క్లుప్తంగా

అర్హులందరికీ ఓటు హక్కు కల్పిస్తాం

ఎన్నికల రిటర్నింగ్ సహాయాధికారి షేక్ మహమ్మద్ హుస్సేన్



మాచర్ల రూరల్: కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఇంటింటికీ సర్వే నిర్వహిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ సహాయాధికారి షేక్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం నుంచి రాజకీయ పార్టీలతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలన్న లక్ష్యంతో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ సర్వే జరుపుతున్నారని, జాబితాలో మార్పులు, చేర్పులు, ఇతర ప్రాంతాల్లో నివసించే వలసలను గుర్తించి అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. సంబంధిత పార్టీ నాయకులు తగు సూచనలు, సలహాలు అందిస్తే అందుకనుగుణంగా సిబ్బందికి తగు సూచనలందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బూత్ లెవల్ నియోజక వర్గ కన్వీనర్ కుర్రా వెంకటేశ్వరరావు, బీజేపీ, టీడీపీ, బీఎస్పీ పార్టీల నాయకులు దుర్గారావు, సైదులు, నాసరయ్య, మున్సిపల్ కమిషనర్ రమణబాబు, తహసీల్దార్లు రమేష్ బాబు, జి పుల్లారావు, కోటేశ్వరరావు, డిటీలు దీప్తి, సుధాస్రవంతి, వాణి, నిర్మల, రాజశేఖర్ నాయక్, షేక్ బాషా తదితరులున్నారు.

స్కూల్ ఆటోల తనిఖీ



తెనాలిరూరల్: బడి పిల్లలను తరలించే ఆటోలను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. తెనాలి పట్టణంలో ప్రైవేటు పాఠశాలల పిల్లలను తరలించే ఆటోలను ప్రాంతీయ రవాణా అధికారి ప్రసాద్, మోటారువాహన ఇన్‌స్పెక్టర్ రాఘవరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్‌ఇన్‌స్పెక్టర్ మధుసూదనరావు తమ సిబ్బందితో కలిసి బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న పలు ఆటోలను గుర్తించి అపరాధ రుసుం విధించారు. 12 ఏళ్ల లోపు వయసున్న విద్యార్థులను కేవలం ఆరుగురిని మాత్రమూ ఆటోలో ఎక్కించుకోవాలని, డ్రైవర్ వెంబడి, వెనుక డోర్ తెరచి విద్యార్థులను ఎక్కించుకోకూడదని డ్రైవర్లకు సూచించారు. విద్యార్థుల బ్యాగులు, లంచ్‌బాక్సులు ఎట్టిపరిస్థితుల్లోనూ వాహనానికి బయట వేలాడదీయకూడన్నారు. కొద్ది రోజుల పాటు స్కూల్‌ఆటోల తనిఖీ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు.

కృష్ణవేణి పుష్కర్‌ఘాట్ వద్ద మృతదేహం లభ్యం



విజయపురిసౌత్: స్థానిక కృష్ణవేణి పుష్కర్‌ఘాట్ వద్ద కృష్ణా జలాశయంలో గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైనట్లు బుధవారం విజయపురిసౌత్ ఎస్ఐ పి అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మృతిచెందిన వృద్ధుడికి సుమారు 65 సంవత్సరాలు ఉంటాయని, ఒంటి మీద ఒక తెల్ల చొక్కా మాత్రమే ఉందని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

పేదల సంక్షేమమే వైఎస్ జగన్ ధ్యేయం

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

వెల్దుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నాడని ప్రజా సంక్షేమం ద్వారా పేద ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పట్లవీడు గ్రామ సచివాలయ పరిధిలోని యర్రబాలెం గ్రామంలో మూడవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మత, రాజకీయాలతో పనిలేకుండా అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతోనే వైఎస్సార్ సీపీ పనిచేస్తోందన్నారు. ఎవరూ అసంతృప్తి చెందకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి మేలు చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు...

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజల బాధలను తెలుసుకునేందుకు మరింత ముందుకెళ్ళే కార్యక్రమంలో భాగంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాయంకుల గోపాల్, కండ్లకుంట సొసైటీ అధ్యక్షుడు తాడికొండ పుల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ చల్లా శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో కార్యక్రమంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. పట్లవీడు, యర్రబాలెం గ్రామంలోని 230 గృహాల్లోని లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి బాటలు వేస్తూ ప్రతిరోజూ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూములకు రైతు భరోసా పథకం ద్వారా రూ. 13500లు ప్రతి ఏటా అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 87% కుటుంబాలకు లబ్ధి చేకూర్చిందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన ముఖ్యమంత్రిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చింతా శివరామయ్య, మాచర్ల మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రాయంకుల గోపాల్, అలుగుమల్లి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్‌లు కోనుగుంట శ్రీనివాసరెడ్డి, గుండెబోయిన నాగేశ్వరరావు, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు చల్లా పిచ్చయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు చల్లా అంజి, చౌడయ్య, ఎంపీడీఓ డి ప్రసాద్, తహసీల్దార్ కోటేశ్వరరావునాయక్, వీఆర్ఎఈ శ్రీనివాసరెడ్డి, కోనుగంటి మణికంఠారెడ్డి, బాలబోయిన చంద్రశేఖర్, ఎఓ పుల్లారెడ్డి, డా'' శ్రీరామ్, నాయకులు, అభిమానులు, వలంటీర్లు, గృహ సారధులు, అధికారులు పాల్గొన్నారు.

పలువురు వైఎస్సార్ సీపీలో చేరిక

కారెంపూడి: మండలంలోని ఒప్పిచర్ల గ్రామానికి చెందిన ఐదు కుటుంబాలు బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన కర్నాటి నాగయ్య, కర్నాటి శ్రీనివాసరావు, బుసాని సాంబయ్య, పుట్టా లక్ష్మయ్య, మట్టపల్లి సత్యనారాయణ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీల కతీతంగా అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమర్ధ నాయకత్వం నచ్చి వైఎస్సార్ సీపీలో చేరినట్లు వారు వెల్లడించారు.

మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేద్దాం



మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చింతా శివరామయ్య

వెల్దుర్తి: మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్ళేందుకు అందరం కలిసికట్టుగా అభివృద్ధి చేద్దామని మండల పరిషత్ అధ్యక్షుడు చింతా శివరామయ్య అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి మండలాన్ని అభివృద్ధి పర్చేందుకు కృషి చేద్దామన్నారు. మండలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో వర్షాలు సరిగా పడకపోవడంతో గ్రామాల్లో సాగునీటి సమస్యలు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గుర్తించి కూలీలకు పనిదినాలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ఆజాదీకా అమృత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆరు పంచాయతీల్లో 75 మొక్కలు చొప్పున నాటాలన్నారు. వైఎస్సార్ జలకళ ద్వారా మండలంలో బోర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ బోరు ద్వారా రైతులు పంటలు సక్రమంగా పండించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఏడీఏ జగదీశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రూప్లీబాలు నాయక్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, తహశీల్దార్ కోటేశ్వరరావునాయక్, ఎంపీడీఓ డి ప్రసాద్, ఎఓ పుల్లారెడ్డి, ఎపిఓ రేఖాజ్యోతి, డా. శ్రీరామ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, వేదికపై ఎంపీపీ శారదాశ్రీ నివాసరెడ్డి, జెడ్పీటీసీ షఫీ

కారెంపూడి: మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశం ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఎంపీడీఓ జి శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల ప్రగతి నివేదికలను సమావేశానికి నివేదించాలని ఆయా శాఖల అధికారులను కోరారు. అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను సమావేశంలో సభ్యులకు వివరించారు. అనంతరం గాదెవారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్ ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. గ్రామాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు దోమ లార్వాల నివారణకు మందులు చల్లాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వర్షా కాలంలో బోరు నీటిని వాడేటప్పుడు కాచి చల్లార్చిన నీటినే తాగడానికి వినియోగించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ శారదా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుద్ధ్య పరిరక్షణ చర్యలు నిరంతరం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే క్లోరినేషన్ చేసిన రక్షిత మంచినీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పీటీసీ షేక్ షఫీ, ఈఓపీఆర్డీ కె సత్యప్రసాద్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమావేశంలో పాల్గొన్నారు.

యరపతినేనిని ఓడించి తీరుతా



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

- చర్చలకు రమ్మంటే లోకేష్..యరపతినేని పారిపోయారు
- ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : 2024 ఎన్నికల్లో మతిలేని యరపతినేని శ్రీనివాసరావును ఓడించి తీరుతానని గురజాల శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి చెప్పారు. దాచేపల్లిలోని విజయభాస్కర్ కల్యాణ మండపంలో బుధవారం జరిగిన బూత్‌లెవల్ ఇన్‌చార్జీల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....సారా అమ్ముకుని సంపాదించిన డబ్బులతో హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లో ఇంటి స్థలం కొనుకుని ఇళ్లు కట్టుకున్న చంద్రబాబుని సారా చంద్రబాబు కాకా మరేమనాలని, జూబ్లిహిల్స్‌ని నిర్మించిన కాసు కుటుంబానికి మాత్రం అక్కడ సెంటు స్థలం కూడా లేదు..చంద్రబాబుకి మాత్రం రూ.300 కోట్లు విలువ చేసే ఇళ్లు ఉందన్నారు. 2014లో ఎమ్మెల్యే కాక ముందు యరపతినేని ఆస్తులెంతా..ఆ తరువాత ఆస్తులెంతా..గుంటూరులో రూ.50 కోట్లతో ఏ కష్టం చేసి సంపాదించిన డబ్బులతో ఇళ్లు కట్టుకున్నాడో..పిల్లలకు పెళ్లిలు ఏలా చేశాడో నియోజకవర్గ ప్రజలకు చెప్పాలని ఎమ్మెల్యే కాసు డిమాండ్ చేశారు. అవినీతిలో పీకలోతు కురుకుపోయిన వ్యక్తులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, నా గురించి నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే చూస్తు ఊరుకోమని. ఇప్పటికైనా సమయం మించి పోలేదని మంగళగిరిలోని టీడీపీ ఆఫీస్‌లో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై చర్చించేందుకు పిలిస్తే నేనొక్కడినే వెళ్లి లెక్కలు తేల్చుకుంటానని ఎమ్మెల్యే కాసు చెప్పారు. ప్రత్యర్థులను కూడా గౌరవించే పార్టీలో పనిచేస్తున్నానని..హైదరాబాద్..నరసరావుపేటలో షాపింగ్ మాల్ కడుతున్నానని యరపతినేని ఆరోపిస్తున్నాడని.. బ్యాంక్ రుణాలు తీసుకుని కడుతున్నామని.. కావాలంటే యరపతినేనికి లెక్కలతో సహ చెబుతానని ఆయన తెలిపారు. కష్టపడి సంపాదించుకుంటానే తప్ప కక్కిన కూటికి కక్కుర్తిపడే వ్యక్తిని కాదన్నారు. రాబోయే ఐదేళ్లలో ఇప్పటికే చేపట్టిన పనులు పూర్తికావాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని, పార్టీ కార్యకర్తలు, నాయకులు మనస్పార్ధలు విడిచిపెట్టి పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే కాసు చెప్పారు.

50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

దాచేపల్లి : దాచేపల్లి నగర పంచాయతీలోని జమ్మిచెట్టు సెంటర్‌లో టీడీపీ, జనసేనకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. టీడీపీ, జనసేనలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు బుధవారం వైఎస్సార్ సీపీలో చేశారు. స్థానిక విజయభాస్కర్ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో టీడీపీ, జనసేనలకు చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. టీడీపీ నాయకులు బొమ్మిరెడ్డి నాగరాజు, బొమ్మిరెడ్డి రవి, సొంఠెం సాంబయ్య, సొంఠెం చిన్న వెంకటేశ్వర్లు, మందపాటి ఆంజనేయులు, ఆకుల శివయ్య, బొమ్మగాని వెంకటేశ్వర్లు, జనసేనకు చెందిన గొర్రెపాటి పరమేష్, పలంశెట్టి పిచ్చయ్య, హరిదాస్ చలమయ్య, మగులూరి తిరుపతిరావుతో పాటుగా పలువురికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే కాసు స్వాగతం పలికారు.

కేజీబీవీలో మెడికల్ క్యాంపు

వెల్దుర్తి: వెల్దుర్తిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బత్తిన శ్రీరామ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన 180 విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. వీరందరికీ రక్త పరీక్షలు నిర్వహించామన్నారు. రక్తహీనత తక్కువ ఉన్న వారికి ఐరన్ మాత్రలు అందజేశామన్నారు. చికిత్సలో భాగంగా 29 మంది బాలికలకు మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థినులు దోమలు కుట్టకుండా దోమతెరలు ఉపయోగించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ పరిసర ప్రాంతాల్లో దోమలు ప్రబలకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎంపీహెచ్ఈఓలు సుదాకర్, రామకోటశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పి సీహెచ్ వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నిషియన్ కోట్యానాయక్, ఏఎన్ఎంలు డిఎల్ స్వాతి, కె విజయశ్రీ, ఆశ కార్యకర్తలు జయలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం

మాచవరం: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా చేపడుతూ మండల సమగ్రాభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని మండల ప్రత్యేక అధికారి బి.శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. పిల్లల ఆరోగ్యం కొరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం ద్వారా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లచ్చిరెడ్డి మాట్లాడుతూ మండలంలో నాలుగేళ్లలో మండల వ్యాప్తంగా సుమారు రూ.126 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు, మరో రూ.60 కోట్లతో గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు, సీసీ రోడ్లు నిర్మాణాలు చేసినట్లు వివరించారు.

టీడీపీ నేతలు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు



మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు చింతా వెంకటరామారావు

పిడుగురాళ్ల: వాస్తవాలు తెలుసుకోకుండా టీడీపీ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సరికాదని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు మాట్లాడుతూ సున్నపు మిల్లులు, ముగ్గు మిల్లు యాజమాన్యాలపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు గతంలో వారిపై ఎందుకు అన్ని ట్యాక్స్‌లు కట్టించావు, నీ అనుచరులు ఎలా ఇబ్బందులు పెట్టారో వ్యాపారస్తులందరికి తెలుసునని, వాస్తవాలు తెలియకుండా అవాస్తవాలు మాట్లాడితే సరికాదని వారు తెలియజేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ కొమ్మెర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూపించి సెల్ఫీ చాలెంచ్ చేస్తే దానిని వదిలేసి మేము గెలిస్తే అది చేస్తాం ఇది చేస్తాం అని చెబుతున్న యరపతినేని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఏమీ చేశారని విమర్శించారు. గత రెండు రోజుల నుంచి తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు రూ. 5 వందలు ఇస్తామని, చీరె, జాకెట్ ఇస్తామని చెప్పి, మగవారికి రూ. 7 వందలు ఇస్తామని, మందు ఇస్తామని చెప్పి తీసుకొచ్చారని, నీ మీద, తెలుగు దేశం మీద ప్రేమతో వచ్చిన జనం కాదని ఆయన తెలియజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి మాట్లాడుతూ మైనింగ్ డాన్ యరపతినేని శ్రీనివాసరావు, అలాంటి యరపతినేని ఇప్పుడు మైనింగ్ గురించి మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు. జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ గఫార్ మాట్లాడుతూ మైనార్టీల ప్రేమ ఉన్నట్లు చెబుతున్నారు, మైనార్టీలకు చేసిన అభివృద్ధిలో అసలు వాస్తవాలు లేకుండా మాట్లాడుతున్నారన్నారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేసిన అభివృద్ధిపై చర్చకు రమ్మంటే రాకుండా విమర్శలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు కందులూరి శివయ్య, కొతారు నరసింహారావు, కౌన్సిలర్లు కొక్కెర శ్రీనివాసరావు, కత్తెరపు వాసుదేవరెడ్డి పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చింతా వెంకట రామారావు, వైఎస్సార్ సీపీ మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, మార్కెట్ యార్డు చైర్మన్ కొమ్మెర వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు కుందుర్తి గురవాచారి, బీసీ సెల్ అధ్యక్షులు కందులూరి శివయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాలే మాణిక్యరావు,పట్టణ యూత్ అధ్యక్షులు మందా సుధీర్, గొట్టిముక్కల పవన్‌రెడ్డి కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం

రెంటచింతల: ప్రతి ఒక్కరం మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలల్సిన అవసరం ఎంతైన ఉందని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, పల్నాడు జిల్లా అభివృద్ధి అధికారి, ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మి అన్నారు. నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం గోలి, రెంటచింతల, మిట్టగుడి పాడు గ్రామ సచివాలయాల్లో చేపట్టిన మొక్కల నాటే కార్యక్రమంలో వారు పాల్గొని మొక్కలను నాటి మాట్లాడారు. మండలంలోని గ్రామ సచివాలయాల్లో, పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, రహదారులకు ఇరువైపుల మొత్తం 1,045 మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.

దుర్గి: దేశానికి స్వాతంత్రం వచ్చిన 75సం''రాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆజాదీకా అమృత్ మహోత్సవం ముగింపు కార్యక్రమాలను ఈ నెల 9 నుంచి 15 వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సమతావాణి పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామోదయం



మాట్లాడుతున్న పల్నాడు జిల్లా అభివృద్ధి అధికారి, ఇన్‌చార్జి ఎంపీడీఓ మహాలక్ష్మి, ఎంపీపీ చౌడేశ్వరి

మిట్టగుడిపాడు(రెంటచింతల): గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడానికే గ్రామోదయం కార్యక్రమాన్ని గ్రామాల్లో ప్రారంభించినట్లు పల్నాడు జిల్లా అభివృద్ధి అధికారి, ఇన్‌చార్జి ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మి అన్నారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు ఆమె బుధవారం మిట్టగుడిపాడు గ్రామోదయం కార్యక్రమాన్ని చేపట్టి స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖాధికారులతో కలిసి గ్రామంలో ఉన్న పలు కాలనీలలో పర్యటించి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కార్యదర్శి కోటేశ్వరరావుకు సూచించారు. కస్తూర్బా పాఠశాలలో ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఎంపీపీ దాసరి చౌడేశ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు పథకం ద్వారా కార్పొరేట్ స్కూల్స్‌కు దీటుగా అభివృద్ధి చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యద్వారానే కుటుంబం, సమాజం రెండు అభివృద్ధి చెందుతాయన్నారు.

రాయవరంలో గ్రామోదయం

మాచర్ల రూరల్: ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దటమే కాకుండా విద్యార్థులకు బలమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని సక్రమంగా అమలు పరచాలని మండల ప్రత్యేకాధికారి గబ్రూనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని రాయవరంలో గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ, జెడ్పీ అంగన్‌వాడీ పీహెచ్‌సి వైద్యశాలలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు వైఎస్సార్ పోషణ కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు.

లయన్స్ క్లబ్ అవార్డు అందుకున్న గోపీనాథ్

దాచేపల్లి : ఉత్తయ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్‌గా దాచేపల్లికి చెందిన యర్రంశెట్టి గోపినాథ్ అవార్డును అందుకున్నారు. గత కొన్నేళ్లుగా గోపినాథ్ లయన్స క్లబ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ పలు సేవ కార్యక్రమాలను చేపట్టి ప్రజల మన్ననలను పొందారు. గుర్తించిన లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ సభ్యులు ఉత్తమ లయన్స క్లబ్ ప్రెసిడెంట్‌గా గోపినాథ్‌ను ఎంపిక చేసి హైకోర్టు న్యాయమూర్తి మన్మథరావు చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు తన బాధ్యతలను మరింతగా పెంచిందని దన్నారు.